నవతెలంగాణ
నల్లగొండ
1
సోమవారం డిసెంబర్ 09, 2024 www.navatelangana.com

అంతర విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలకు జట్టు ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కాలికట్ విశ్వవిద్యాలయం కేరళ వేదికగా పురుషులకు, పెరియార్ విశ్వ విద్యాలయం తమిళనాడు వేదికగా మహిళలకు నిర్వహించనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలకు ఎంజీయూ జట్టును ఆదివారం ఎంపిక చేశారు. ఎంజియుకు ప్రాతినిధ్యం వహించే జట్టు వివరాలను యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ డా.హరీష్ కుమార్ ప్రకటించారు. ఎంపికలు కోఆర్డినేటర్ డా శ్యాంసుందర్, జాయింట్ సెక్రెటరీ డా మురళి, సెలక్షన్ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, మేక వాణి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధి కల్పించిన లిటిల్ సోల్జర్స్ టీం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఒక నిరుపేద మహిళకు జీవనోపాధి కల్పించి మానవత్వం చాటుకుంది. వివరాల్లోకి వెళితే మాడుగులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామానికి చెందిన మర్రి వెంకటమ్మ భర్త కొన్నేండల కింద చనిపోయాడు. దత్తత తీసుకున్న బాబు శివ దివ్యాంగుడు. బాబు వైద్యానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది అవుతుందని, ఏదైనా సాయం చేయమని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ను సంప్రదించడంతో రూ.20,200లతో ఫ్రిజ్, దుకాణంలోకి ముడిసరుకులతో జీవనోపాధి కల్పించి మానవత్వం చాటుకుంది. ఆ కుటుంబం ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, మౌనిక, ఆకుల సంతోష్ పాల్గొన్నారు.

ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- 10న చలో హైదరాబాద్
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాకలక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆశాల వర్కర్స్ కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ జిల్లా స్థాయి విస్తృత సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షురాలు డి మహేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశాలకు ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్ డ్ వేతనం 18 వేలు కు బడ్జెట్ నిర్ణయించే అమలు చేయాలని ఆయన కోరారు. గతంలోఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు ఇవ్వాలని అదేవిధంగా మట్టి ఖర్చులకు 50వేలు చెల్లిస్తూప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయాలనిఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో ఎన్నికల విధులు నిర్వహించిన ఆశాలకు డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా,రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రసూతి సెలవులు కల్పిస్తూవెంటనే సర్క్యులర్ జారీ చేయాలని,ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని అదేవిధంగా ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎమ్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్ ఓపెన్, ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1,2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలన్నారు. పై సమస్యల పరిష్కారానికి ఈనెల 10న జరిగే చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర ఆ తర్వాత నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, ఆశ యూనియన్ నాయకులు ఆర్ కవిత,జి.విమల, టీ పుష్పలత, కే.శైలు, బి అనూష, బి.రేణుక,ఎండి అఫీజ, లక్ష్మి, స్వప్న వెంకటమ్మ, సుజాత, మాధవి, జానకమ్మ, జానకి పాల్గొన్నారు.

రైతుల పక్షాన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి జ్ఞాపిక అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ ఒడ్డిని తీసుకువచ్చి రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు రైతుల కలను సాకారం చేసినందుకు ఆదివారం స్థానిక వివేరా హోటల్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిశారు. రైతుల పక్షాన చిన్న జ్ఞాపికను అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్ కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణు గోపాల్‌రెడ్డి, పల్లె నరేందర్‌రెడ్డి ఎల్లందుల లింగస్వామి (కిట్టు), చిక్కుల్ల శివ, చౌడంపల్లి మాజీ ఉపసర్పంచ్ దామెర ఉదయ్, రేగట్టె సతీష్, అంతటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పట్టించిన సీసీ కెమెరా



- దొంగ అరెస్టు.. సొత్తు రికవరీ: డీఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ రూరల్ స్టేషన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో ఈ నెల 6న రాత్రి 9.30 గంటలు 11.30 గంటల మధ్యలో ఒక గుర్తు తెలియని దొంగ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం గర్భగుడిలో చోరికి పాల్పడిన దొంగను అరెస్టు చేసి పంచలోహ విగ్రహాలు, రూ.1.79లక్షలు స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర రాజు తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భగుడి గ్రీల్స్‌కు వేసిఉన్న తాళం పగులగొట్టి, గుడిలోని పంచలోహ ఉత్సవ విగ్రహాలు పార్వతి, శంకరుడు, చండీశ్వరుడు, పార్వతీ మూలవిరాట్ షతారం, 4 గ్రాముల రెండు బంగారు పుస్తెలు దొంగిలించుకొని పోయినారని ఇచ్చిన దరఖాస్తు అండర్ సెక్షన్ 331(4),305 బిఎన్ఎస్ లో కేసు నమోదు చేసి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాలమేరకు తన పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సిఐ కె. వీరబాబు, ఎస్ఐ పి.లోకేశ్ పరిశోదన ప్రారంభించారన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా గుడి దగ్గరలో బిగించి ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి గుడిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఆనవాళ్లతో నిఘా ముమ్మరం చేసినారని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుఝామున 5 గంటలకు ఆలగడప టోల్-గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గణేశ్ నగర్ శివాలయంలో దొంగిలించిన విగ్రహాలు, రెండు పుస్తెలు, అన్నీ తెల్లని బస్తా సంచిలో కనబడకుండా పండ్ల ట్రేలో పెట్టుకొని నెంబరు లేని టీవీఎస్ ఎక్స్ఎల్ బండిపై కోదాడ వైపుకు వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారని తెలిపారు. నిందితుడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన వాడని మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ అత్తగారింటికి వచ్చి పోతూ గతంలో ఆగస్టు నెలలో యాదగిరిపల్లి గ్రామ శివారులోని శ్రీపార్వతీ సమేత ఆగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో రాత్రి వేళ గుడి తలుపు తాళాలు పగుల గొట్టి 4 అమ్మవారి చీరలు దొంగిలించుకొని పోయాడన్నారు. మరల గత 15 రోజుల నుండి ఇక్కడే ఉంటూ గణేశ్ నగర్ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి గుడిలో దొంగతనం చేసినాడన్నారు. 24 గంటల వ్యవధిలోనే ఛేదించి నిందితుని పట్టుకుని, పూర్తిగా కేసు ప్రాపర్టీని స్వాధీన పర్చుకున్న రూరల్ సిఐ కె.వీరబాబు, ఎస్ఐ పి.లోకేశ్, ఎఎస్ఐ డి.రాములునాయక్, కానిస్టేబుల్స్ ఎం.సైదా నాయక్, శంకర్ లను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు. మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీసు పరిధి ఇందిరమ్మ కాలనీలో ఈ నెల 4 మధ్యహ్నం జరిగిన దొంగతనంలో రూ.1,80,000లు నగదు చోరి కాగా ఒకటో పట్టణ పోలీసులు 24 గంటలలో ఛేదించి రూ.1,79,000లు నగదు రికవరీ చేసినారన్నారు. కేసును ఛేదించిన మిర్యాలగూడ ఒన్ టౌన్ సిఐ కోట కరుణాకర్, ఎస్ఐ సుధీర్ కుమార్, కానిస్టేబుల్ శ్రీనివాస్, హోలియా రవికుమార్లను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి



- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నెనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం కొండ మల్లేపల్లి పట్టణంలో హైదరాబాదు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సంతు ఎలక్ట్రానిక్ మొబైల్ దుకాణాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నేటి యువత చదువుతూ ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృధాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధి పని ఎంచుకోవడం ద్వారా వారి కుటుంబానికి ఆర్థికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, రైతు సహకార సంఘం చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, మాజీ ఎంపీటీసీలు, ఇస్లావత్ శంకర్ నాయక్, జగన్ నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచ్లు మాడుగుల యాదగిరి, ఆర్. రాములు నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, కోట్ల జగదీష్, ఖైసర్ ఖాన్, వసుకుల బక్కలయ్య ,శ్రీను నిర్వాహకులు సంతు పాల్గొన్నారు.



సాగర్‌లో పర్యాటకుల సందడి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్‌లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌కు శని, ఆది వారాలలో అధిక సంఖ్యలో వస్తుంటారు. ఆదివారం కూడా సాగర్ సందర్శనకై పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చారు. సాగరకు వచ్చిన పర్యాటకులు టూరిజం లాంచీలలో నాగార్జున కొండను సందర్శించారు. దీంతోపాటు సాగర్ లోని పర్యటక ప్రదేశాలైన ప్రధాన జల విద్యుత్ కేంద్రం, ప్రధాన డ్యాం, బుద్ధవనం, లాంచి స్టేషన్, విజయ విహార్ అతిథి గృహం వద్ద సందర్శకులు సందడి చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పాఠశాల విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో ఆదివారం సాగర్ను సందర్శించారు.



ఐద్వా ఆధ్వర్యంలో సెమినార్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

జిల్లాకేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు శనివారం ఐద్వా ఆధ్వర్యంలో మానవహక్కుల దినోత్సవం హింసకు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడారు దేశంలో రోజురోజుకు మహిళలు బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించార.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు అడ్డుకొని సామగ్రి ధ్వంసం

- బంక్ నిర్మిస్తున్న భూమి తమదేనని ధర్నా

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 77 భూమిలో నాంపల్లి నుండి కొండమల్లేపల్లి కి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న చల్లవానికుంట గేటు వద్ద నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను తిరుమలగిరి గ్రామానికి చెందిన భూతం ముత్యాలు, రాములు అనే వ్యక్తులు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి పెట్రోల్ బంక్ నిర్మిస్తున్న భూమి తమకు చెందినదని అక్కడ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిర్మాణ పనులను అడ్డుకొని అక్కడే వంట చేసుకుని ధర్నాకు దిగారు. ఈ భూమి తమకు వారసత్వంగా, బాగ పంపిణీ ద్వారా సంక్రమించిందని ఈ సర్వే నెంబర్లో మొత్తం 12 ఎకరాల 28 గుంటలు భూమి ఉండగా నలుగురు అన్నదమ్ములలో ముగ్గురు అమ్ముకోవడం జరిగిందని తమకు 5 ఎకరాల ఇరవై గుంటల భూమి రావాలని, ఈ భూమి వాటాలు తేలాల్సి ఉన్నదని ముత్యాలు, రాములు వారి కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని కోరారు. అయితే ఈ భూమిని కొనుగోలు చేసి పెట్రోల్ బంక్ నిర్మాణం చేస్తున్న గనికోట యాదయ్య తాను 2017 సంవత్సరంలో సర్వే నెంబర్ 77లో 7 ఎకరాల 9 గంటలు, సర్వేనెంబర్ 103లో 12 ఎకరాలు మొత్తం 19 ఎకరాల 9 భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశానని అప్పటి నుండి ఆ భూమిలో కబ్జాలో ఉంటూ అక్కడే గృహ నిర్మాణం చేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నానన్నారు. 8 సంవత్సరాల క్రితం తన భూమిలో ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలు పెట్టి వ్యవసాయం చేస్తున్నానని తెలియజేశారు. తాను 2017 సంవత్సరంలో ఆ భూమిని కొనుగోలు చేయడానికి ముందే ఆ భూమిని 2006 నుండి ఆరుగురు రైతులు కొనుగోలు చేశారని తను ఏడవ వ్యక్తినని తెలియజేశారు. తాను భూమి కొనుగోలు చేసిన నాటినుండి ఎవరూ ఈ భూమి తమకు చెందినదని చెప్పలేదని ఇప్పుడు అక్కడ పెట్రోల్ బంక్ నిర్మిస్తూ ఉండడంతో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన వ్యక్తిగత లాభం కోసం తనకు పెట్రోల్ బంకులో వాటా ఇవ్వాలని తనను బెదిరిస్తూ అమాయకులైన రైతులను రెచ్చగొట్టి తమపైకి గొడవకు పంపుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిలో నిర్మాణం చేస్తున్న పెట్రోల్ బంక్ పనులను అడ్డుకొని, అక్కడ ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి లక్షల రూపాయలు నష్టపరిచారని తనకు నష్టం చేసిన వ్యక్తులపై, వారిని రెచ్చగొట్టి గొడవకు కారమైన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

వీరయ్య చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామానికి చెందిన యర్కలి వీరయ్య సంవత్సరీకం సం దర్భంగా బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుండగోని జం గయ్యగౌడ్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వీరయ్య కుటుంబసభ్యులు, బంధువులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని సత్కరించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజా పాలన విజయోత్సవ సభకు బ్రాహ్మణ వెల్లెంలకు విచ్చేసిన ఎను ముల రేవంత్‌రెడ్డిని శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం తన నివాసంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన గుండ్లపల్లి మంగమ్మకు రూ.52 వేలు, పోచంపల్లి గ్రామానికి చెందిన చిందం వెంకటేష్ రూ.30 వేలు, కుంట్లూరుకు చెందిన ఎస్‌కె.కలీం భాషకు రూ.50 వేలు సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న , శ్రీను పాల్గొన్నారు.

అల్లం కిరణ్ టాలెంట్ టెస్ట్‌కు అపూర్వ స్పందన

- ఈ నెల 13న వర్ధంతి సభ: బికేతన పల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అల్లం కిరణ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు అపూర్వ స్పందన లభించింది పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి 300 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ కు హాజరైనట్లు ట్రస్టు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 13న ఎస్సే రైటింగ్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రముఖుల చేత బహుమతులను మిర్యాలగూడలోని లోటస్ హైస్కూల్లో ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లం కిరణ్ కుటుంబ సభ్యులు మేధావులు వివిధ ప్రముఖులు పాల్గొని విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పైన అవగాహన కల్పిస్తారని ఎస్సే రైటింగ్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఈ సమావేశానికి హాజరుకావాలని అన్నారు.

కలమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలో చీమల గడ్డ ఎస్సీ కాలనీకి చెందిన దైద రాములు సతీమణి కలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, చౌగోని శ్రీనివాసు, గాదే చంద్రయ్య, రామచంద్రయ్య, కొండ వెంకటేష్, దైద రాములు ఉన్నారు.

మృతుని కుటుంబానికి సంతాపం, ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని మెల్లవాయి గ్రామానికి చెందిన పగిల్ల లచ్చయ్య శనివారం ఇబ్రహీంపట్నం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించగా.. మృతదేహాన్ని ఆదివారం మృతుని స్వగ్రామమైన మెల్లవాయికి చేర్చారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి లచ్చయ్య నివాసానికి వెళ్లి మృత దేహనికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేముల మల్లయ్య, గట్ల శేఖర్ రెడ్డి, చింతల ప్రసాద్, వేముల కిరణ్, పగిల్లా సతీష్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బాపూజీనగర్‌లో గల పట్టగుడి వద్ద శ్రీ నాగేంద్రస్వామి, శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని అన్నారు. ఆలయ నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మీ, పాతూరి ప్రసాద్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు చిలుకూరి బాలు, మేకల శ్రీనివాస్, గుడిపాటి నవీన్, వంకాయలపాటి చలపతిరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పైళ్లసుధాకర్ సతీ మణి కవిత ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగా ధరరావు మృతురాలి కుటు ంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చి తక్షణ అవసరాల నిమిత్తం రూ. 15 వేల ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్స్ బచుపల్లి భుజంగారావు, గొడ్డేటి సైదులు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, నాయకులు పోలగోని రాములు, పెరుమాల నాగయ్య, బాచుపల్లి మునీందర్ రావు, రాచకొండ రామచంద్రయ్య అంతటి భిక్షం, రాఘవులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉన్నటువంటి కేజీబీవీ, బీసీ బాలుర ,మైనారిటీ గురుకులాల పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో నాణ్యతతో కూడినటువంటి భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలని కూరగాయలను, బియ్యాన్ని శుభ్రంగా కడిగిన తర్వాతనే వంట చేయాలని వంట సిబ్బందికి, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్నటువంటి మౌలిక సమస్యల పైన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్యా నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన చింతకింది అనిల్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో స్నేహితులందరి సహకారంతో ఆదివారం చింతకింది అనిల్ కుటుంబానికి రూ.64,000 వేలు ఆర్థిక సహాయం చేశారు. సందర్భంగా అనిల్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సహాయం అందించిన వారిలో కోమటిరెడ్డి నర్సిరెడ్డి, గుజ్జ గోవర్ధన్,దామర పర్వతాలు, ముక్కామల నాగరాజు, చిరుమర్తి శివరాజు, సిరసన వాడ నరసింహ, బొడ్డుపల్లి శంకర్, కాసం అశోక్, రామోజు మదనాచారి, బొలుగూరి లింగస్వామి, ఏ.కృష్ణ లు ఉన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | డిసెంబర్ 09, 2024 | www.navatelangana.com

పోటు ప్రసాద్ సేవలు మరువలేనివి



- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి

నవతెలంగాణ-మునగాల

సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు మరువ లేనివని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ప్రసాద్ సంస్మరణ ఖమ్మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రసాద్ మరణం కమ్యూనిష్టు పార్టీ కి తీరనిలోటన్నారు. ప్రసాద్ నివా ళులర్పించిన వారిలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె. సైదా, మిట్టగణ్పుల ముత్యాలు. బచ్చలకూర స్వరాజ్యం, వట్టెపు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్యమండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ వున్నారు.

ఎమ్మెల్యేకు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి



నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యను పరిష్కరిస్తామని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తమ సమస్యను పరిష్కరించేలా ముఖ్యమంత్రి తెలియజేసి అసెంబ్లీ సమావేశంలో తమ సమస్యలపై మాట్లాడాలని అన్నారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి వెలుగు సరిత , మండల గౌరవ సలహాదారులు ఏడుకొండలు, మంగమ్మ, మురళి పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతులు చేపట్టాలని జేఏసీ పాదయాత్ర

- రోడ్డుపై గుంతల కారణంగా పెరిగిన ప్రమాదాలు
- 12 కిలోమీటర్లు పాదయాత్ర



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై గత మూడేళ్లుగా గుంటలు ఏర్పడడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అధికారులు గుంతలు పూడ్చాలంటూ ఆత్మకూర్ ఎస్ మండల సామాజిక సేవ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర చేశారు. మండల పరిధిలోని కోటి నాయక్ తండా నుండి ముక్కుడుదేవుల పల్లి శివారు వరకు సుమారు 12 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. గత మూడేళ్లుగా రోడ్డుపై ఏర్పడిన గుంతలను పట్టించుకోకపోవడం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోతున్నారని జేపిసి అధ్యక్షులు భూపతి రాములు అన్నారు. ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న రహదారి గుంతల పట్ల అధికారులు, పాలకులు నిర్లక్ష్యం తగదన్నారు. ఈ రహదారి పై వారానికి రెండు మూడు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారని మరి కొందరు అంగవైకల్యం చెందుతున్నారని వాపోయారు. వెంటనే గుంతలుపూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. .అధికారులు పట్టించుకోనట్లైతే ఉద్యమాన్ని శాంతియుతంగా ఉధృతం చేస్తామన్నారు. కోటి నాయక్ తండ వద్ద ప్రారంభమైన జేఏసి పాదయాత్రకు దుబ్బతండా ఎనుబాముల, నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద, పాతర్ల పహాడ్ స్టేజీల వద్ద ఆయా గ్రామాల ప్రజలు వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలుపుతూ స్వాగతం పలికారు. పాదయాత్ర లో జేఏసీ నాయకులు దండా వెంకటరెడ్డి, గంపల కృపాకర్, దొంతగాని కర్ణాకర్,జలగం మల్లేష్, గుండు వెంకన్న, పందిరి మాధవరెడ్డి, మేడీ కృష్ణ,సాయికుమార్, గుండు రమేష్,లక్ష్మణ్, సంఘీ భావం తెలిపిన వారు మాజీ సర్పంచ్ జాటోతు రవీందర్, జాటోత్ పెద్ద శ్రీను, పిఎసిఎస్, డైరెక్టర్ అస్లాం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చందు నాయక్, సైదులు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గంట నాగయ్య సైదులు, ఉపేందర్ రెడ్డిలు స్వాగతం పలికారు. జేఏసీ నాయకులను పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన వాసవి షాపింగ్‌మాల్ యజమాని గుండా శ్రీనివాస్, రాణి దంపతుల ఏకైక పుత్రిక తేజస్విని, సంగీత్ కుమార్‌ల వివాహం హైదరాబాదులోని బోడుప్పల్ కాలనీ సూర్యహిల్స్ బొమ్మక్ గంగయ్య కన్వెన్షన్ హాల్లో జరిగిన కళ్యాణ వేడుకకు ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తల్లిదండ్రులు గుండా నాగయ్య-పుష్పమ్మ మరియు నాయకులు సుంకరి జనార్ధన్, పాలెపు చంద్రశేఖర్, కందుకూరి లక్ష్మయ్య, తిరుమణి యాదగిరి, హీరూనాయక్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



యాసంగికి శ్రీరాంసాగర్ కాలువ నీరందించాలి

- సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో కాలువలో నిరసన

నవతెలంగాణ-తిరుమలగిరి

శ్రీరామ్ కాల్వ ద్వారా యాసింగి పంటలకు తక్షణమే నీరు అందించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ్ సాగర్ కాలువలోకి దిగి నిరసన తెలిపిన సిపిఎం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసింగి సీజన్ స్టార్ట్ అయి నేటికీ 20 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు రైతులకు నీళ్లు అందించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. వానకాలం సీజన్లో సరైన సమయానికి కాల్వ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వకపోవడం వల్ల కొన్ని వందల ఎకరాల భూములు బీడు భూములుగా మారిన పరిస్థితి ఉన్నదని ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి ఇప్పటికైనా శ్రీరాంసాగర్ నీళ్ల తక్షణమే వదలాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, మట్టి పెల్లి లక్ష్మి, చిత్తలూరి సోమయ్య, వనం సోమయ్య, మట్టిపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ యువనేతలు

నవతెలంగాణ-తిరుమలగిరి

భువనగిరి పార్లమెంటు సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్‌లను హైదరాబాదులోని వారి నివాసాలలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వివిధ హోదాల్లో విజయాలు సాధించిన తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఇరువురి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి విజయాలు సాధించిన యూత్ అభ్యర్థులందరిని అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక ఎలక్షన్లలో కీలక పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీని మెజారిటీతో గెలిపించుటకు కృషి చేయాలన్నారు. కలిసిన వారిలో సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాకి సజన్ కుమార్, తుంగతుర్తి మండల, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నాల సృజన్, తిరుమలగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్ర శ్రీను, ఉపాధ్యక్షులుగా కందుకూరి విష్ణు, నియోజకవర్గ కార్యదర్శి పేరల నరేష్, అడ్డగూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్, జిల్లా కార్యదర్శి గూడ నాగరాజ్, జిల్లా కార్యదర్శి కుమార్ వీరితో పాటు జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, ఎల్సోజు నరేష్, కందుకూరి లక్ష్మయ్య, పాలకుర్తి రాజయ్య మరియు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరవలేనివి

- దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణ పోరాటంలో అమరులు త్యాగాలు మరువలేనివి అని నేటి యువత వాటిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాజిరెడ్డిగూడెంలో దొడ్డి కొమరయ్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయులను ఒక కులానికి పరిమితం చేయకూడదని అన్నారు. యాదవుల ఆరాధ్య దైవం సొడమ్మ గుడి వరకు రోడ్డు నిర్మాణం చేస్తానని చెప్పారు. అదేవిధంగా యాదవులకు దొడ్డి కొమరయ్య స్మారక కమ్యూనిటీ హాలును మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గొర్రెల మేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ అమరుల త్యాగాల స్ఫూర్తితో దళిత బహుజన వర్గాలు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని అన్నారు. పోలెబోయిన కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోనూ గ్రామానికి చెందిన పలువురు యాదవ సంఘం నాయకులు యాదవులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి



- అద్భుత కల్పనలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు
- హెలికాప్టర్లపై విహారయాత్రాల పేరుతో అధికార దుర్వినియోగం
- బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ రై.. రై.. మంటూ మంత్రులతో తిరగడం తప్ప అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని విమర్శించారు. నియోజకవర్గానికి 10 ఏండ్లు ఉత్తమ్, ఐదేళ్లపాటు ఆయన సతీమణి పద్మావతి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. వాళ్ళ హయాంలో నియోజకవర్గం మురికి కోపంగా మారిందన్నారు. పట్టటణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, రోడ్డు వైడింగ్ పనులు తన హయాంలోనే జరిగాయన్నారు. రైతులు వరి పంట వేసేటప్పుడు సన్నాలకే బోనస్ అని వ్యవసాయ శాఖ అధికారులతో ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. వరి ధాన్యానికి బోనస్ పేరు మీద ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఆయకట్టు కింద పండిన ధాన్యాన్ని ఈ ప్రాంతంలో మిల్లర్లు ఉండబట్టి కొనుగోలు చేశారే తప్ప ప్రభుత్వం ఘనత ఏదీ లేదన్నారు. ఫోటోల కోసం ఫోజుల కోసం పేపర్లలో వార్తల కోసం ఐకెపి కేంద్రాలు తొలుత ప్రారంభించారని తాము తిరిగిన తర్వాతే ప్రభుత్వం దిగివచ్చి కొనుగోలు చేసిందన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం మోసం చేసిందని దుయబెట్టారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ తెచ్చింది ఎవరని తాము మొదలుపెడితే దాన్ని ప్రారంభించుకుంటూ ముఖ్యమంత్రి మంత్రులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు .గ్రామాల్లో అపరిశుభ్రత పెరిగిపోయింది అన్నారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని సర్పంచులు అడిగితే అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు. విహారయాత్రల పేరుతో హెలికాప్టర్లలో తిరుగుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. అధికార దాహంతో అందిన కాడికి దోచుకుంటూ ప్రజలను అద్భుత కల్పనాలతో మోసాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో టౌన్ పార్టీ అధ్యక్షులు నయీం, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు భట్టు శివాజీ నాయక్, అనంతుల ఆంజనేయులు, శెట్టి సురేష్ నాయుడు, నాగిరెడ్డి, పిట్టల భాగ్యమ్మ, సుందర్ బాబు, రాంబాబు గౌడ్, రాజేష్, అప్పారావు, పూర్ణచంద్రరావు, రమేష్, ఏడుకొండలు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చివ్వెంల

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మండల అధ్యక్షులుగా కొంగల సతీష్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి సూర్యాపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి సూర్యాపేట ఇన్చార్జ్ ములకలపల్లి రవి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొంగల సతీష్ , ప్రధాన కార్యదర్శిగా కాంపాటి సాగర్ , ఉపాధ్యక్షులుగా భాషపంగు బుచ్చిబాబు, అధికార ప్రతినిధి మోలుగురి సునీల్, సంయుక్త కార్యదర్శి కోడి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి మొండి కత్తి మనోజ్ ను ఎన్నుకున్నారు. ఎంఎస్పి మండల అధ్యక్షుడిగా చెరుకుపల్లి కిరణ్ , ఉపాధ్యక్షుడిగా మొండి కత్తి జానకి రాములు , కార్యదర్శిగా యాసాని రోహిత్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగల సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి పదవి ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకుల%శీ%దరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు విజయ్ కుమార్, సిరపంగి లింగస్వామి, చెరుకుపల్లి సతీష్, భాషిపంగు వీరు సిరపంగి నవీన్, ఆది మల్ల మోహన్, రేమిడాల జగదీష్, ఏర్పుల మహేందర్, ఏర్పుల పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.



కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలకులు

సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కె యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసే సమయం ఆసన్నమైందని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కె యాకూబ్ తెలిపారు. మండలంలోని రాయిని గూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల జనరల్ బాడీ సమావేశం ఆదివారం కోలా నాగమణి అధ్యక్షతన జరిగింది. 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా క్రూడీకరించి కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రం తీసుకొస్తున్న చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించకపోవడం బాధాకరమని తెలిపారు. 8 గంటల పని సమయం స్థానంలో 16 గంటల పని వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ పాలకులు అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను వీడి ఎన్నికల్లో కార్మికులకి కనీస వేతనం 26,000 ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు.ఈనెల 16 17 వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యల పరిష్కారం కోసం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం ఒక గుడ్డుకు ఇచ్చేది ఐదు రూపాయలు మాత్రమేనని ఏజెన్సీలు ఏడు నుంచి ఎనిమిది రూపాయలు పెట్టి కొనాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలకు ఇప్పటికైనా వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరమణ, విజయ, సురవమ్మ, నాగలక్ష్మి జ్యోతి, నాగమణి, పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి భవనాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్మించిన మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. పద్మశాలీల సమష్టి కృషి ఫలితంగా ఇక్కడ కావలసిన వనరులను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. అగ్గిపెట్టెలో చీరలు నేసి, రాజులను మెప్పించిన చరిత్ర వారికి ఉందన్నారు. నాడు కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కుల సంఘాలను ఆదరించిందన్నారు. వారికి కావలసిన అన్ని రకాల కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాలను నిర్మించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, తిరుమలప్రగడ రాహుల్, మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎనగందుల గిరి, కార్యదర్శి,అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీను,చేనేత జౌళి శాఖ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెండెం గణేష్ నేత,పెండెం రాంమ్మూర్తి, పద్మశాలి సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని తెలుగు సెంటినరీ బాప్టిస్ట చర్చ్‌లో సూర్యాపేటకు చెందిన స్త్రీల సమాజం, స్థానిక సంఘం అధ్వర్యంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీల సమాజం కార్యదర్శి యడవెల్లి సువార్త రత్నం మాట్లాడుతూ యేసుక్రీస్తు లోకరక్షకుడని, క్రైస్తవ్యం అనేది మతం కాదని మార్గం మాత్రమేనని బైబిల్ లేఖనాల ద్వారా సువార్తను ప్రకటించారు. ఈ నెల 25న యేసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని కొవ్వొత్తి కరిగిపోతూ ఎలా వెలుగుని పంచుతుందో క్రీసు పుట్టుక ప్రపంచానికి మానవాళికి వెలుగునిస్తుందని అన్నారు. అనంతరం కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ యేసురత్నం, కొండ రాణి, సంఘ పెద్దలు వగ్గు సామెల్ సుధ, గోరంట్ల ఏసుమణి, కట్ల కమలమ్మ, వగ్గు ప్రమీల, రజిత, కొండ గోవర్ధన్ పద్మ, ఒగ్గుకాశయ్య జయమ్మ, దాసరి కలమ్మ, చింత లింగమ్మ సుస్మిత, ఒగ్గు అఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మునగాల



మండల పరిధిలోని బరాఖత్ గూడెం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మ రుణం చెందారు. మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మండలం కరక్కాయగూడెం గ్రామానికి చెందిన కందుల రాంబా బు(32)తన వ్యక్తిగత పనుల మీద బైక్‌పై బరాత్ గూడెం వచ్చాడు. తిరుగు ప్రయాణంలో బేత వోలు వెళ్ళే రహదారిలో బరాఖత్ గూడెం పంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు మేస్త్రిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. బొలేరో వాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడపటం వలను ఈ ప్రమాదం చోటుచేసుకుందని చెప్పారు. మృతుని తల్లి లక్ష్మమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు అభినందనీయం



- ఆయుర్వేద వైద్య సేవల ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- టీపీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు ప్రశంసనీయమని టీపీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావులు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయుర్వేద వైద్యంలో నిపుణులైన నిపుణులైన వైద్యులు హైదరాబాద్ నుండి కోదాడకు వచ్చి పట్టణ ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. పట్టణ ప్రజలు వాసవి క్లబ్ సామాజిక సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని సైడ్ బెనిఫిట్స్ ఉంటాయన్నారు ఆయుర్వేద వైద్యం రోగాలను శాశ్వతంగా నివారిస్తుంది అన్నారు ఈ సందర్భంగా హైదరాబాదు నుండి వచ్చిన వైద్యులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుమారు 500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జిల్లా పెట్రోలియం డీలర్స్ సంఘ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, నాయకులు పైడిమర్రి సత్యబాబు గరినే శ్రీధర్ ఓరుగంటి పాండు, ఖదీర్, రాయపూడి వెంకటనారాయణ ,కొమరగిరి రంగారావు, పందిరి సత్యనారాయణ, వాసవి క్లబ్ బాధ్యులు పబ్బ గీత చల్లా లక్ష్మీనరసయ్య, గుడుగుంట్ల అఖిల్, బెలీదే భరత్, ఓరుగంటి నిఖిల్, వైద్యులు శ్రీజా రెడ్డి లక్ష్మీ ప్రసన్న అమృత, హరీష్, సుప్రీమ్, ప్రవల్లిక, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బల్ల సోదరులకు బీర్ల ఐలయ్య సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్లయాదేశ్ ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాగా రాజపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా అతని సోదరుడు బల్ల మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం ఈ సందర్భంగా బల్లయాదేశ్ నేత బల్ల మహేష్ నేత అన్నదమ్ములను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిలివేరు బాలరాజు,విఠల్‌నాయక్ , రేణుకుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, బొందుగుల గ్రామశాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, గోలి ఉదయ్ కిరణ్ నేత తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) సభను విజయవంతం చేయాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామారం



చౌటుప్పల్‌లో జరిగే సిపిఐ (ఎం) మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు కోరారు.బొమ్మలరామారం మండల కేంద్రంలో బస్టాండ్ నుండి ఆదివారం బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ..ఈనెల 15, 16 ,17వ తేదీల్లో చౌటుప్పల్ పట్టణంలో జరిగే జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలన్నారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనివీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం, మండల కమిటీ సభ్యులు సాయి, సత్యనారాయణ, బాలనర్సింహ,బ్రహ్మాచారి, నర్సింహ, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు

నవతెలంగాణ-భువనగిరి



ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా భువనగిరి పట్టణంలోని 6 8 18 29వ వార్డులలో మున్సిపల్ వారు పారిశుధ్యపనులు చేప ట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కమిషనర్ రామాంజులరెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, వార్డు నోడల్ అధికారులు, వార్డు సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

15న సీపీఐ(ఎం) జనజాతర బహిరంగసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తుర్కపల్లి

ఈనెల 15న చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జనజాతర బహిరంగసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ కోరారు.మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం జనజాతర బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబర్ 15న చౌటుప్పల్ పట్టణంలో గొప్ప భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్సీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య గడ్డమీది నరసింహ, ఆవుల కలమ్మ కోట నాగరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్ ప్రసాద్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో బొమ్మలరామారం మండల యూత్ అధ్యక్షునిగా ఎన్నికైనందుకు ఆదివారం ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా శ్రావణప్రసాద్‌రెడ్డి కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ అసెంబ్లీ కమిటీలో అత్యధిక పదవులు సాధించడంతో జిల్లాలో మొదటి స్థానంలో యూత్ కాంగ్రెస్ ఉందని హర్షం వ్యక్తం చేశారు.

చేనేత జోలి శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

చేనేత జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో, ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం, ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్‌షాదీఖాన ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. జిల్లా సహాయ, సంచాలకులు మహమ్మద్ కామిల్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమం గురించి అమలు చేసిన నేతన్నకు చేయూత, నేతన్న భీమా పథకాల గురించి వివరించారు.ఆలేరు నియోజకవర్గంలో 1870 నేత కార్మికులకు రూ.16.19 కోట్లను, నేతన్న బీమా పథకం కింద రూ.1.20 కోట్లను సంవత్సర కాలంలో అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, ఆఫీసు సిబ్బంది, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



యాదవులు రాజ్యాధికారం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

దేశ, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన పెంచుకొని యాదవులు రాజ్యాధికారం కోసం కృషి చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. ఆదివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.యాదవులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు.అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా బాత్క నరేష్‌యాదవ్, జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ లోడంగి మహేష్‌యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గంజు హైస్కూల్) కు చెందిన 2006౦07 సంవత్సరం చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను భువనగిరిలో నిర్వహి ంచారు.17 సంవత్సరాల తర్వాత విద్యార్థు లందరూ ఒక చోట కలుసుకున్నారు. ఒకరితో ఒకరు తమ జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబోధనలు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శేషగిరిచారి, ప్రభాకర్, రమేష్, చిన్న చారి, విద్యార్థులు హరినాథ్ మాస్ రెడ్డి, సత్తిరెడ్డి, లింగానాయక్, బాలకృష్ణ, సిద్ధులు, కిషన్, శ్రీనివాస్, రాజు, కొండల్, షఫీ, నరేందర్, మహేశ్, సరళ, మహేశ్వరి, రాణి, మీనా, కల్యాణి పాల్గొన్నారు.

ప్రభుత్వవిప్‌కు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించిన పదేండ్ల కాలంలో జరగని అభివృద్ధి కేవలం ఒక సంవత్సరంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో జరగడంతోపాటు రాజపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దు తానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ ఆదివారం కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ రాజపేట మండలంకు పాలెంగండి ద్వారా గొలుసు కట్టు చెరువులను రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు, బిడ్జిల నిర్మాణాలు, బీటీ రోడ్ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టనున్నట్లు మండలంలోని అన్ని శాశ్వత సమస్యల పరిష్కారాలు చేపట్టనున్నట్లు హామీ ఇవ్వడంతో ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెబుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజుగౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్దులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్,యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు బల్ల మహేష్, రైతు సమన్వయసమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య ఎస్టీ సెల్ జిల్లా విభాగమ అధ్యక్షులు రాంజీ నాయక్, నర్సిటట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ ప్రారంభమెప్పుడో..?

- రెండో విడత గొర్రెలు పంపిణీ ఉత్తదేనా
- ఈనెల 12న ఇందిరాపార్కు వద్ద జీఎంపీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెల,మేకల పెంపకం వృతిపై ఆధారపడి సుమారుగా 34 వేల కుటుంబాలు జీవిస్తున్నవి.ప్రస్తుత అధికారిక లెక్కల ప్రకారం 4,36,487 గొర్రెలు 1,18,947 మేకలు కలిపి మొత్తం 5,55,434 జీవాలున్నవి. జిల్లాలో 344 గొర్రెల పెంపకదారుల ప్రాథమిక సహకార సంఘాలలో 35,376 మంది సభ్యులుగా ఉన్నారు.గొర్రెల కాపరులపై భౌతిక దాడులు,రాత్రిపూట గొర్రెల దొంగతనాలు జరుగుతున్నాయి.గొర్రెలను సాకడానికి గుట్టలు, చెరువులు,కుంటలు,ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం ప్రభుత్వం చూడాల్సి ఉంది కానీ ప్రభుత్వమే లీజుల పేరుతో కాపరులను పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి.

లీజులతో కాపరులకు ఇబ్బందులు......

రామన్నపేటలో ఉన్న సబ్బంబోళ్ళను,రెడ్లరేపాకలోని మణిగండ్ల గుట్టలను,పోచంపల్లి, బొమ్మలరామారం, భువనగిరి గుట్టలను ప్రస్తుత ప్రభుత్వం మైనింగ్,క్రషర్ మిల్లు కాంట్రాక్టర్లకు లీజుకిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల వద్ద సేద్యపు భూములు కొనుగోలు చేసి సాగు చేయకుండా చుట్టూ ముళ్లకంచెలు వేస్తున్నారు.దీంతో జీవాల మేతకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోజురోజుకు మాంసం తినే వారి సంఖ్య పెరుగుతుంది.జీవాలు కాసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది.గొల్ల,కురుమ సామాజిక యువత వృత్తిపై ఆసక్తి చూపడం లేదు.ఉపాధి కోసం వృత్తిని వదిలి పట్టణ ప్రాంతాలకు వలసలు పెరిగినవి.రాబోయే రోజుల్లో వృత్తి అంతరించి పోయే ప్రమాదం ఉంది. వీధి కుక్కల దాడులు,రోడ్డు ప్రమాదాలు,ప్రకృతి వైపరీత్యాలు,సీజనల్ రోగాలతో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో జీవాలు చనిపోతున్నవి. గొర్రెలు,మేకల సంఖ్య, మాంసం ఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోతుంది. వీటిని ప్రభుత్వం రికార్డుల్లో నమోదు చేయడం లేదు.నష్టపరిహారం ఇవ్వడం లేదు.గొల్ల,కురుమలు ఆర్థికంగా నష్టపోతున్నారు.

పశుసంవర్థక శాఖలో 42 పోస్టులు ఖాళీలు

జిల్లా పశుసంవర్థక శాఖలో 42 పోస్టులు ఖాళీగా ఉన్నవి.ఇప్పటికే ఉన్న ప్రభుత్వ డాక్టర్లు అందుబాటులో ఉంటలేరు.పశు వైద్యశాలల్లో సరిపడా మందులు లేవు.వైద్యం కోసం గోపాలమిత్రలు,ప్రైవేటు మెడికల్ షాపులపై ఆధారపడుతున్నారు.

ఎక్స్‌గ్రేషియా కోసం ఎదురుచూపులు

వృత్తిలో భాగంగా గొర్రెల కాపరులు పిడుగుపాటు,చెరువులు కుంటల్లో,చెట్ల మీద నుండి కింద పడి,రోడ్డు ప్రమాదాల వల్ల చనిపోతున్నారని, రూ. 10 లక్షలు ఇవ్వాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జీవోల అమలు ఎది...?

గొల్ల కురుమలు సాధించుకున్న 1016,559, జీవోలను క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలుచేయాలి. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం గొల్ల కురుమలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు.ఈ పథకంలో గొల్ల కుర్మల కోసం 50 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి.మానవ అవసరాలకు అనుగుణంగా మాంసం ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి.

రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభం ఎప్పుడు

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం కింద జిల్లాలో ఇంకా 1,22,600 మందికి రెండో విడత గొర్రెలు రావలసి ఉన్నది.ఎన్నికల ముందు కాంగ్రెస్ వంద రోజుల్లో నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామన్న వాగ్దానాన్ని విస్మరించింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకంలో ?700 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందనే సాకుతో ఏడాదిగా గొర్రెలు పంపిణీ ఆగిపోయింది.అవినీతిపై విచారణ వేగవంతం చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం డిమాండ్ చేస్తుంది.మన జిల్లాలో 342 మంది రూ.43,750 రూపాయల చొప్పున మూడేళ్ల కిందట డీడీలు తీసి కలెక్టర్ ఖాతాలో జమ చేశారు.ప్రస్తుత ప్రభుత్వం వారికి డబ్బులు తిరిగి ఇస్తుండడంతో ఈ పథకం అమలవుతుందా లేదా అని కాపరులు ఆందోళన చెందుతున్నారు.

పోరాటాలకు సిద్ధమవుతున్న గొర్రెల మేకల పెంపకందారులు....

ఐదేండ్లుగా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో అవినీతి లేకుండా నగదు బదిలీ ద్వారా రెండవ విడత గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా గుర్రం మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించగా, పోరాటాల ఫలితంగా మునుగోడు ఉప ఎన్నికల ముందు 2022 సెప్టెంబర్ 31న గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మునుగోడు నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి 5800 మందికి రూ.1,58,000 చొప్పున నగదు జమ చేసింది. గొల్ల కురుమలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు,హామీల అమలుకై రాజకీయాల కచ్చితంగా పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 12న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద గొర్రెల మేకల పెంపొందారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. సోమవారం గొర్రెల మేకల పెంపొందారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు రెండో విడత పంపిణీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయనున్నారు.

గొల్ల కురుమల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి
జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని,ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వాటా సాధన కోసం ఐక్యంగా ఉద్యమాలు చేయాలని,గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం జీఎంపీఎస్ కృషి చేస్తుంది.సోమవారం కలెక్టర్‌కు గొర్రెల మేకల పెంపకందారుల వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేయనున్నాం.

ఆలేరు నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



అన్ని రంగాలలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామం నుండి జమ్మాపూర్ వరకు బీటీరోడ్డు నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ముందుగా గ్రామంలో గ్రామ దేవతలకు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా రూ.100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, రూ.20 కోట్ల నిధులతో సీసీరోడ్లు శంకుస్థాపనలు చేసి, పనులు ప్రారంభించామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి రూ.210 కోట్లతో పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించామన్నారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంతో గోదావరి నది జలాలను తీసుకొచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయన్నారు.ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటి నుండి నేటి వరకు ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో, ముందుకు సాగుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీమండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్‌గౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, దొంతిసారం శంకర్, కొక్కలకొండ క్రాంతికుమార్, తోటకూరి నవీన్, తోటకూరియాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ ఎర్రె మైసమ్మ కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక రోడ్డు శ్రీపర్రె మైసమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శనివారం రాత్రి డబ్బు చప్పుల మధ్య ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రదర్శనగా ఆలేరు రైల్వే గేట్ నుండి బర్రె మైసమ్మ దేవాలయం వరకు ఘటం కుండా తీసుకువచ్చారు. అనంతరం రాత్రి పంబాల బృందంచే తిప్పుతూ మైసమ్మ అమ్మవారి కథ చెప్పుతు మహిళలు తీశారు.అనంతరం అమ్మవారిని జలాభిషేకం, దాన్యాభిషేకం, పూలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఆదివారం ఉదయం అమ్మవారు మైసమ్మ విగ్రహాన్ని వేదమంత్రోచరణల మధ్య ప్రతిష్ఠించారు.మహిళా భక్తులు ఆలేరు పట్టణం నుండి డప్పు చప్పుల మధ్య మైసమ్మ ఆలయం వరకు బోనాలు ప్రదర్శనగా తీసుకువచ్చి అమ్మవారికి ప్రదక్షిణలు నిర్వహించారు.నాగవెల్లి పట్నం వేశారు. భక్తుల సమక్షంలో అమ్మవారి కల్యాణం వేద మంత్రోచ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోతరాజుల గావు బలి దానం చేశారు. దాత సహకారంతో అన్నదాన కార్యక్రమం భక్తులకు నిర్వహించారు. భక్తులు తమ పేర్లతో అమ్మవారికి కట్న కానుకలు సమర్పించుకున్నారు. ఆలయం రంగులతో తీర్చిదిద్దారు. ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తి పాటలతో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా



మారింది.భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించు కున్నారు.ఆదివారం సాయంత్రం తో అమ్మవారి కల్యాణవేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి.

మాజీ సర్పంచ్ సస్పెండ్‌ను ఉపసంహరించుకోవాలి

- సస్పెండ్‌ను ఉపసంహరించుకొని వెంటనే కాంగ్రెస్‌లోకి తీసుకోవాలి
- కాంగ్రెస్ చిన్నపడిశాలనాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిన్న పడిశాల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యేసురత్నం



సస్పెండ్‌ను ఉపసంహరించుకొని కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు.ఆదివారం చిన్న పడిశాల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.మాజీ సర్పంచ్ యేసురత్నం కాంగ్రెస్ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ కొద్ది రోజుల కింద కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ సమావేశం నిర్వహించి కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాడన్నారు. సీనియర్ నాయకుల్ని ఏ కారణం లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి బలమైన కారణం ఏంటో తెలపాలన్నారు. లేనియెడల తమ తప్పు తెలుసుకొని తక్షణమే కాంగ్రెస్‌లోకి చేర్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు.30 ఏండ్లుగా కాంగ్రెస్‌లో ఉంటూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..లేకున్నా కాంగ్రెస్‌ను నమ్ముకొని పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మందుల సామేలు ఆలోచించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని, లేనియెడల 40 కుటుంబాల నుంచి కాంగ్రెస్‌కి రాజీనామా చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో స్వతహాగా పోటీ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిన్న పడిశాల మాజీ ఉపసర్పంచ్ తీగల సికందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ పూలపల్లి యాదవరెడ్డి, ముసుకు భిక్షంరెడ్డి, మెర్రి లింగయ్య, సూదుది చిన్నగట్టయ్య, సూడిది పెద్దగట్టయ్య, అల్లే సుధాకర్, సుక్క యాదగిరి, సుక్క ఇస్తారి, మూసుకు మల్లారెడ్డి, సూడిది లింగయ్య, మారోజు బ్రహ్మచారి, కాటి చంద్రయ్య, అల్లే భిక్షమయ్య, అల్లే నారాయణ,తీగల మల్లారెడ్డి, శాఖపురం యాదగిరి,లింగయ్య, పాపయ్య, నరసయ్య, సోమిరెడ్డి, కిష్టయ్య, అనిల్ భిక్షమయ్య,యాదగిరి, రాంనర్సయ్య రామచంద్రయ్య సుందరయ్య, ఇస్తారి కిష్టయ్య, మహేష్, హరీష్, అవిలయ్య, రాజారాం, ఉపేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకంఠమహేశ్వర స్వామి బోనాలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని రెడ్లరేపాకలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీకంఠమహేశ్వర స్వామి బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జువ్వగాని స్వామిగౌడ్, మార్క సత్యనారాయణ, మాద శంకర్‌గౌడ్, జువ్వగాని శ్రీనివాస్, సుమన్ గౌడ్, బందారపు అనిల్, జువ్వగాని బిక్షపతి, లచ్చయ్య, బందారపు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అంబేద్కర్‌కు వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని బహదూర్‌పేట గ్రామంలోని , సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై కిరాయి గుండాలు దాడి చేసి విధ్వంసం సృష్టించి, సనాతన ధర్మానికి, రాజ్యాంగానికి విఘాతం కలిగించిన దుండగులనువెంటనే కఠినంగా శిక్షించి ,రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ ఆదివారం ఆలేరు పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ, బీఆర్ఎస్, విశ్వహిందూ పరిషత్, హిందూవాహిని, బజరంగ్ దళ్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి వినతిపత్రం అందజేసి, నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్గొన్న జేసీబీని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయకపోతే గోమాత పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, హిందూ వాహిని, సంఘాల నాయకులు ఆలేరు మున్సిపాలిటీ కౌన్సిలర్ సంగు భూపతి, కళ్లెం రాజు, శివ సాయి, అయిలి సందీప్, మైదం భాస్కర్, పేరుపు ఆనంద్, కుందే గణేష్, పాశికంటి సంపత్, జట్ట బాలనర్సయ్య, పుప్పాల బీరప్ప, జంగ సురేష్,మిట్టపల్లి వీరస్వామి,వస్పరి నరసయ్య, వట్టిపల్లి మొగిలి మల్లయ్య, లక్కాకుల రమేష్, లక్కాకులప్రభాకర్, కుందే శివ, చెక్క శేఖర్, కడకంచి శ్రీనివాస్, పల్లె సత్యనారాయణ, కటకం వెంకటేష్,అయిలి జాంగిర్, జూకంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలికాలనీలో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలి

నవతెలంగాణ-రామన్నపేట

సుమారు 600 జనాభా ఉన్న రామన్నపేట పట్టణంలోని పద్మశాలికాలనీలో మంచినీరు సరిగ్గా అందక ఇబ్బంది పడుతున్నందున ప్రభుత్వం ఒక ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పద్మశాలి కాలనీలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరామన్నపేట మండల ఈనెల 15,16, 17న చౌటుప్పల్‌లో నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.పద్మశాలికాలనీలో వాటర్ ట్యాంక్‌ను నిర్మించి, కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. కాలనీలో నీటి కొరత తీవ్రంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి అప్పం లింగస్వామి, మండల కమిటీ సభ్యులు గోరిగే సోములు, గాదే నరేందర్, పల్లె సత్యం, బావాండ్లపల్లి సత్యం, కుందూరు వెంకటేశ్వర్లు, బోళ్ళ వెంకన్న, అప్పం సంతోష్, గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా గెలుపొందిన మంగ ప్రవీణ్,చేగూరి బాలకృష్ణలకు ఎన్ఎస్‌యూఐ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లెపల్లి వినయ్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.వారికి చేగూరి మల్లేషన్న టీం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన దంపతులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రానికి చెందిన పెద్దోళ్ల సమ్మయ్య సుమలతల కుమార్తె కల్పన ఉపేందర్ నూతన దంపతులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆశీర్వదించి ఆర్థికసాయం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రగోకులజస్వంత్, రాజాపేట మండలసెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

ఆత్మకూరుఎం :మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తార్ల అనిల్ సోదరి వివాహానికి, మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ రచ్చ శంకర్ కుమారుని రిసెప్షన్‌కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, శ్రీశైలంగౌడ్, మాజీ జెడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, నాయకులు బత్తిని ఉప్పలయ్య, భాషబోయిన పాపయ్య, పరకాలఅంజయ్య, ఎద్దువెంకన్న తదితరులు పాల్గొన్నారు.

10న చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయిక

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 10న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు తెలంగాణ చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గోశిక స్వామి తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చేరిన చేనేత అధ్యయన యాత్రకు చేనేత కార్మికులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, కార్యదర్శి గంజి మురళి, గౌరవ సలహాదారులు కూరపాటి రమేశ్, అధ్యక్షులు గుర్రం నర్సింహా, నాయకులు కందగట్ల ఆనంద్, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, గోశిక రవి, నర్సింహా, అంజయ్య పాల్గొన్నారు.



యువత వ్యాపారంలో ముందుకు సాగాలి

సీనియర్ వైద్యులు జాస్తి సుబ్బారావు

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత వ్యాపారంలో ముందుకు సాగాలని ప్రముఖ సీనియర్ వైద్యులు జాస్తి సుబ్బారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో ప్రోప్రైటర్ చదిగంటి రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ ఆర్ కార్ వాషింగ్ హెూమ్ కన్సల్టెన్సీ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి వారు మాట్లాడారు. యువత వ్యాపారంలో కూడా తమ సత్తాను చాటాలి అని అన్నారు. కష్టపడితే సాధించలేనిది ఏమీలేదని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



15న జనజాతర బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 15 జరిగే జన జాతర బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజీపురం గ్రామం మహాసభల జయప్రదం కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రజల పక్షాన సమరశీలంగా ఉద్యమించింది సీపీఐ(ఎం) ఎర్రజెండా మాత్రమేనన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నాటినుండి నేటి వరకు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడామన్నారు.జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి, ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ప్రజలు ఎర్రజెండాను అక్కున చేర్చుకొని ఆదరించి పోరాటాలలో


యాదగిరిగుట్టలో..


మోటకొండూరులో..

కలిసిరావాలని కోరారు. ఈ నెల15,16,17వ తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 15న నిర్వహిస్తున్న భారీ బహిరంగసభలో జిల్లా సమస్యలపై సమరభేరి మోగిస్తామని, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, మాజీ ఎంపీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారన్నారు. ఈ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, వృత్తి దారులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్, సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బోల్లెపల్లి కిషన్, సీపీఐ(ఎం) నాయకులు యండి.జహంగీర్, కడారి కృష్ణ, ముచ్చపతి బాలయ్య, ఎదునూరి జమ్మయ్య,గంగనబోయిన బాలనర్సింహ, పాల సంఘం డైరెక్టర్ తొటకూరి మల్లేష్, నారగోని బాలరాజు,


భువనగిరిలో...

గంగాధరి వెంకటేశం,మైలారం శివ, బొల్లెపల్లి ప్రవీణ్,వెంకటేష్ పాల్గొన్నారు.

మోటకొండూరు: డిసెంబర్ 15న చౌటుప్పల్ లో జరిగే జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం మోటకొండూరు మండలకేంద్రంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.అనంతరం డిసెంబర్ 15 న చౌటుప్పల్ లో జరిగే జిల్లా బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు.బైక్‌ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరిమల్లేశం మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ అని తెలియజేశారు.మోడీ దేశంలో అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు, కార్మికులకు,ప్రజలకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్నదని విమర్శించారు.నేడు దేశంలో నిరుద్యోగం పెంచుతుందని, పేదరికం కూడా మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోజు రోజుకు నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, వీటిన్నంటికీ కారణం ప్రభుత్వ విధానాలన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదన్నారు.సీపీఐ(ఎం) జిల్లా,రాష్ట్ర , జాతీయ మహాసభలు జరుగుతున్నాయన్నారు.ఈ మహాసభలలో ప్రజా సమస్యలు చర్చించి భవిష్యత్ పోరాటాలు నిర్ణయిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, మండల కమిటి సభ్యులు వడ్డెబోయిన మహేందర్, బందెల పోచయ్య,కొల్లూరు సుధాకర్,చెరుకు అనిల్,దూడల శ్రీనివాస్ , కొల్లూరు రమేష్,బైరపాక సర్వయ్య, వంగపల్లి సాయిలు, మొగిలిపాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : డిసెంబర్ 15 న చౌటుప్పల్ లో జరిగే జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు కోరారు. సీపీఐ(ఎం) యాదగిరిగుట్ట మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 న చౌటుప్పల్ లో జరిగే జిల్లా బహిరంగ సభ జయప్రదం కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు.. యాదగిరిగుట్ట దేవాలయం లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.దేవాలయంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరారు.ఇండ్లు లేని పేదలందరికీ రియల్ ఎస్టేట్ వెంచర్లలో మున్సిపాలిటీకి కేటాయించిన 10శాతం భూమి నుండి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహాసభ అనంతరం యాదగిరిగుట్ట దేవాలయం పైన అవినీతి ఇతర అనేక సమస్యల పైన పోరాటాలను పార్టీ ఆధ్వర్యంలో ఉధృతం చేయనున్నట్లు చెప్పారు.మోడీ దేశంలో అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు, కార్మికులకు ,ప్రజలకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంనిస్తున్నదని విమర్శించారు.నేడు దేశంలో నిరుద్యోగం పెంచుతుందని, పేదరికం కూడా మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ముందుగా పెద్ద కందుకూరు పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ మండలంలోని పలు గ్రామాల గుండా యాదగిరిగుట్ట పట్టణంలోని పురవీధుల గుండా బైక్‌ర్యాలీ నిర్వహించి పాదాల వద్ద ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పోశెట్టి,మాజీ సర్పంచ్ బీమ గాని రాములుగౌడ్,శాఖ కార్యదర్శి కాల్లె స్వామి, పత్తి నరసింహులు, జమ్ము వెంకటేష్, పాల సంఘం చైర్మెన్ జోగు శ్రీనివాస్,గుర్రం కిష్టయ్య, బీమగాని సోములు,కాలే రాజు,ముప్పిడి శంకరయ్య ,జాగిళ్లపురం శ్రీనివాస్, జాగిళ్లపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎం: డిసెంబర్ 15న చౌటుప్పల్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లామహాసభకు పార్టీ కార్యకర్తలు,కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం కోరారు. మండలకేంద్రంలో మహాసభల ప్రచార, గోడ పత్రికలను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల నాయకులు రాచమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, గుణబోయినస్వామి, తుమ్మలగూడెం యాదయ్య, మల్లెల శ్రీశైలం,


వలిగొండలో...

యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభల సందర్భంగా 15వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు.ఎండల కేంద్రంలో పార్టీ బైక్ యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ మూడవ జిల్లా మహాసభల సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలో 15వ తేదీన పదివేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కలుకూరి రామచంద్రర్,బుగ్గ చంద్రమౌళి,కవిడే సురేష్,దుబ్బ లింగం, నాయకులు దొడ్డి బిక్షపతి, పలుసం స్వామి,దయ్యాల మల్లేశం,పలుసం లింగం,సిర్పంగి శ్రీరాములు,గుండెపూరి నర్సింహ,చేగూరి నరసింహ,కొండూరు సత్తయ్య,సల్ల ఐలయ్య, తుమ్మల నర్సిరెడ్డి, నారి జంగయ్య,ద్యానబోయిన యాదగిరి,ఆకుల రాజు,మారబోయిన ముత్యాలు,బత్తులనర్సింహ,తొర్పునూరు శంకరయ్య,బత్తుల పురుషోత్తం,పెద్దగోని భీమరాజు, మొగిలిపాక జంగయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాదవుతున్నా సాధించిందేమీలేదు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఏం సాధించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గిట్టుబాటు ధర, బోనస్ విషయంలో రైతులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ధరణి సమస్య పరిష్కారం కాలేదన్నారు. మహిళలకు రూ.2500 ఇవ్వలేదన్నారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ అమలుకావడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంలోని అన్ని రంగాలను ధ్వంసం చేస్తుందని తెలిపారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. ఈ నెల 15న



చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడో మహాసభల సందర్భంగా పట్టణకేంద్రంలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నామని తెలిపారు.16,17వ తేదీల్లో పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్‌లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు.ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహా, నాయకులు పల్లె మధుకృష్ణ, రాగీరు కృష్ణయ్య బొజ్జ బాలయ్య, ఆదిమూలం నందీశ్వర్, బోయ యాదయ్య పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-మోటకొండూరు

వృత్తిలో ప్రమాదాల నివారణకు కల్లుగీత



కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. ఆదివారం ఆ సంఘం ఆఫీసులో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన జనగామ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును జూలై 14వ తేదీన లస్కర్ గూడ లో గీత కార్మికుల తో సభ నిర్వహించి విడుదల చేశారన్నారు. ఈ ఐదు నెలల కాలంలో పదివేల మందికి మాత్రమే ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి ఈ రక్షణ కవచం పంపిణీ చేశారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 50 వేల మంది ఉన్నారు. సభ్యత్వం లేకుండా వృత్తి చేసే వాళ్ళు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. కొన్ని గ్రామాల వారికి ఇంకా రాలేదన్నారు. వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారు. మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నారన్నారు. బెల్ట్ షాపులు పెట్టి మద్యం అమ్ముతే బెల్ట్ తీస్తామని సీఎం రేవంత్ రెడ్డి గారు అనేక సభలలో ఉద్వేగ భరితంగా చెప్పారు.ఎన్నికల ప్రణాళికలో బెల్ట్ షాపులు పూర్తిగా లేకుండా చేస్తామన్నారు. కానీ ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. వీటిని వెంటనే నిరోధించాలన్నారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తయ్యిందన్నారు. అందుకు సంబంధించిన మిషనరీ ఏర్పాటు చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం, మిషనరీ గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు పడావు పడి ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే దీన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి భాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అన్న మాట ప్రకారం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలన్నారు. ఇటీవల జనగాంలో జరిగిన జిల్లా సదస్సును జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జొన్న గొని శ్రీనివాస్, పరిధిల భాస్కర్, వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, మాచర్ల రఘురాములు, యాదండ్ల పరంధామ, జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, బండపల్లి శంకరయ్య, ఉప్పునుంతల అయోధ్య ,నాయిని యాదగిరి, కూటిగంటి రమేష్ ,బాల్నే రాజయ్య, బుసిగంపల సమ్మయ్య బైరగోని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష మాలధారులకు అన్న ప్రసాదం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాములకు ఆదివారం పట్టణకేంద్రంలోని ప్రియాంక హాస్పిటల్ డాక్టర్ శ్వేత ప్రియాంక-సుధీర్ దంపతుల పెండ్లిరోజు సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు తొర్పునూరి నర్సింహాగౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేశ్‌గౌడ్, ఐతగోని శ్రీనుగౌడ్, మల్లేశ్‌చారి, కల్లెం నాగరాజు, బత్తుల మల్లేశ్, పోల్దాసు రాజు, మారగోని గణేశ్, చెరుకు రాము, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పబ్బు శ్రీకాంత్, మలిగె రవి, ఉష్కాగుల శ్రీశైలం, దేశగోని రాజు పాల్గొన్నారు.



18 ఏండ్ల కల బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు

- నాడు వైఎస్సార్ శంకుస్థాపన…నేడు సీఎం రేవంత్‌రెడ్డిచే ప్రారంభం
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

దాదాపు 18 ఏండ్ల కల బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు అని, ఆనాడు వైయస్సార్ శంకుస్థాపన చేశారని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాజెక్టు ప్రారంభించారని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.ఆదివారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం వచ్చి ఏడాదవుతున్న సందర్భంగా నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇంచార్జీ తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ సభ్యులు, జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి సభ నిర్వహించామని తెలిపారు. ఇరిగేషన్, పవర్ ప్లాంట్, మెడికల్ కళాశాల ను ప్రారంభించామన్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన 10 సంవత్సరాలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. బ్రహ్మణవెల్లంల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువను పట్టించుకోలేదన్నారు. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా మెదటి విడతలో 50 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్నారు. ప్రజలకు ఒక విశ్వాసం వచ్చిందన్నారు. బ్రహ్మణవెల్లంల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, మూసి ప్రక్షాళన చేస్తాం అని సభలో ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు.సంక్రాంతి తర్వాత రైతు బరోసా ఇస్తామని చెప్పారు.



గడిచిన 5 సంవత్సరాలో బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు కు ఎంత ల్యాండ్ ఆక్యుపేషన్ చేసారో, కాలువకు ఎంత నిధులు కేటాయించారో చెప్పాలని, ల్యాండ్ ఆక్యుపేషన్ చేసి ఉంటే నా పదవి వదులుకుంటా.. నువ్వు వదులుకుంటావా అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి సవాల్ చేశారు. గడిచిన పదేండ్లలో నువ్వు సాధించింది గుండు సున్నా అని పేర్కొన్నారు. నువ్వు గతంలో ట్రయల్ రన్ చేసి, ఆ ప్రాజెక్టులో నీరు ఎందుకు నింపలేదని ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసమే మోటార్లు ఆన్ చేశారన్నారు.నల్గొండ జిల్లా ప్రజల్ని మోసం చేసారు కాబట్టే ఈ జిల్లాలో 11 సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. తెలంగాణ తల్లి రూపకల్పన అనేది పోరాట రూపం, శ్రమజీవిగా ప్రతిబించించేలా అనేక మంది మేధావులతో చర్చించి ఆ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.మూసీప్రక్షాళనను అడ్డుకుంటే నల్గొండ జిల్లా ప్రజలు మూసీలో ముంచుతారని హెచ్చరించారు.మూసీప్రక్షాళన అయితే ప్రభుత్వంకు మంచిపేరు వస్తుందని అడ్డుకుంటున్నారన్నారు.ఈ సమావేశంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్, మండల అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కరాటేలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే ప్రదర్శనలో స్థానిక హౌజింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభను చాటారు. ప్రదర్శనలో పాల్గొన్న వారందరూ ఎల్లో బెల్టును సాధించారు. తదనంతరం జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.కె. జయ రాజన్ విజేతలను అభినందిస్తూ పిల్లలకు ఆపద సమయంలో తమను తాము రక్షించుకొనుటకై మార్షల్ కళలో భాగమైన కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే రోజు కరాటే ను అభ్యసించడం వలన శారీరక శ్రమ వల్ల పిల్లలు ఆరోగ్యంగా, చురుకుగా తయారైతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే గ్రాండ్ మాస్టర్ బూడిద సైదులు, కరాటే కోచ్ రామకృష్ణ నాయక్, పాఠశాల హెడ్ మాస్టర్ టి. ఎం. సుజయ్ కుమార్, స్కూల్ పి. ఈ. టి.లు నీలం రమేష్, శివ శంకర్ ఇతర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి కాదు.. కాంగ్రెస్ మాత

- కేసీఆర్ పూర్తి చేసిన పనులకు సీఎం ప్రారంభోత్సవాలు
- విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం కాదు కాంగ్రెస్ మాత నీ ఆవిష్కరిస్తున్నారు. ఆ విగ్రహాన్ని సచివాలయంలో పెట్టొద్దు దీన్ని పూర్తి స్థాయిలో విభేదిస్తున్నాం అని కాంగ్రెస్ మాత అనే విగ్రహంన్నీ వాళ్ళు పెట్టుకుంటున్నారు. మిము అంగీకరించం.. కాంగ్రెస్ మాత



మాకు నచ్చలేదు.. ఆ విగ్రహాన్ని సచివాలయంలో పెట్టొద్దు.. మిము విభేదిస్తున్నాం. అని మాజీ మంత్రి.. సూర్యాపేట.. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో నిధులు కేటాయించి చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఒక్క పైసా కూడా ప్రారంభించిన పనులలో భాగస్వామ్యం కాలేదని ఆయన స్పష్టం చేశారు. కొత్త పనులకు శంకుస్థాపన చేసే దమ్ము ధైర్యం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలకు లేదన్నారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు, దేశంలో అతి పెద్దదైన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును బిఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేశాం. కేసీఆర్ విజన్, ముందు చూపు ఇప్పుడు అందరికి తెలుస్తుందన్నారు….2027 నాటికి 24 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కి చేరుకోవాలని టార్గెట్‌గా పని చేసినట్లు చెప్పారు… కేసీఆర్ చేసిన కృషితో పట్టుదలతో యాదాద్రి ప్లాంట్ పూర్తి చేసినం.కాంగ్రెస్ పార్టీ అంటేనే శని… కాంగ్రెస్ హయాంలోనే ఫ్లోరైడ్ మహమ్మారి విజృభించిందని పేర్కొన్నారు. అలాంటి మహమ్మరిని కేసీఆర్ భగీరథ నిటితో రూపుమాపారు. ప్రస్తుత ఈ జిల్లా మంత్రి మతిస్థిమితం లేకుండా మాట్లాడారు .. యాదాద్రి ప్లాంట్ ను కులగొడతము అని ప్రగల్భాలు పలికిండన్నారు.. అప్పటి ఎన్జీటీ కేసుల లో కోమటిరెడ్డి ప్రమేయం ఉందేమోనని అనుమానం కలుగుతుందన్నారు.. నిన్న కూడా యాదాద్రి ప్లాంట్ ఓపెనింగ్ ను అడ్డుకుంటాడు అని అనుకున్న కానీ బుద్ధి తెచ్చుకొని ఆ పని చేయలేదు…కాంగ్రెస్ ప్రభుత్వం నేను కూడా యాదాద్రి ప్లాంట్ కు,మెడికల్ కాలేజీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు… మా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే అవి పూర్తి చేసినం…కేసీఆర్ వ్యవసాయ రంగం పై తీసుకున్న చర్యలతో నల్లగొండ జిల్లా అతి ఎక్కువగా లబ్ది పొందిందన్నారు..ఇవ్వాళ రాష్ట్ర లో 30 వేల కోట్లు అన్నదాతలకు ఏగ్గొట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో టీపీఎం మిషన్‌ను కుట్ర పూరితంగా తెచ్చింది ఎవరు?,, ప్రాజెక్టు ఆలస్యానికి కారణం ఎవరో? నేను త్వరలోనే చెప్తా… వెల్లడిస్తా…మూసి ప్రక్షాళన మేము మొదలు పెట్టినం…..నల్లగొండ ను సర్వనాశనం చేసింది కాంగ్రెస్… వ్యవసాయంను ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ కి కేసీఆర్ అంటేనే వణుకు వస్తున్నదని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భాస్కర్‌రావు, నోముల భగత్,.ప్రభాకర్ రెడ్డి, మందడి సైదిరెడ్డి, నాయకులు బొమ్మరబోయిననాగార్జునచ అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుండి మాణిక్యేశ్వరి మాత ఆశ్రమాన్ని కాపాడండి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన సెంట్రల్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి

కబ్జా నుండి మాణిక్యేశ్వరి మాత ఆశ్రమాన్ని కాపాడాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మాత సెంట్రల్ కమిటీసభ్యులు జగ్జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశ్రమానికి పీఠాధిపతి ఉండడని మాతా మాణిక్యేశ్వరి మాత మాత్రమే పీఠాధిపతి అని తెలిపారు.గంధవారిగూడెంలో శ్రీ శ్రీ మహాయోగి మానికేశ్వరి మాత హాలయ భూములను దోమలపల్లి ఈశ్వరిమాత తండ్రి లక్ష్మీనరసింహారావు ఆలయ భూములను పీఠాధిపతి అనే పేరుతో 15 ఎకరాలు కలిగిన ఆలయ భూములను కారు చౌకగా అమ్మే ప్రయత్నానికి ప్రయత్నిస్తున్నారని,ఆలయభూములను కాపాడాలని కోరారు. మాణిక్యేశ్వరి మాత ఆశ్రమం పీఠాధిపతినంటూ రణదేవ్ మహారాజ్ అనే వ్యక్తి బలవంతంగా హైదరాబాదు నుండి బౌన్సలర్లను, స్థానిక నాయకులను కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి పట్టణంలోని గంధంవారి గూడెంలో నున్న మాణిక్యేశ్వరి మాత ఆశ్రమంలో 30ఏండ్లుగా పనిచేస్తూ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న గంగాధరాచారిని బయటకు వెళ్లగొట్టి దౌర్జన్యంగా ఆశ్రమాన్ని కబ్జా చేశాడని ఆరోపించారు . కానీ రణ దేవ్ మహారాజ్ తనకు తానే పీఠాధిపతినని ప్రకటించుకొని ఆశ్రమాన్ని కబ్జా చేశారని తెలిపారు. కాగా ఆశ్రమానికి పీఠాధిపతిని కర్నాటకలో ఉన్న సెంట్రల్ కమిటీ నియమిస్తుందని సెంట్రల్ కమిటీ నియమించిన వారి అధికారికంగా పీఠాధిపతిగా వ్యవహరిస్తారని తెలిపారు.తాము ఆశ్రమానికి విడిపించాలని స్థానిక డిఎస్పీకి ఫిర్యాదు చేయగా వారు విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ సమావేశంలో మాణిక్యేశ్వరి మాత భక్తులు వివిధహోదాలలో ఉన్న ప్రతినిధులు, నారాయణపేట. ఆశ్రమం శివరాంరెడ్డి, భక్తులు జనార్ధన్‌రెడ్డి, షాపూర్ ఆశ్రమం జ్ఞానేశ్వర్, భక్తులు మధ్వార్ ఆశ్రమం రాజులయ్య యాదయ్య, కోయిలకొండ ఆశ్రమం వెంకట్‌రాములు, వీరన్న ,వెంకట్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.



12న ఛలో ఇందిరాపార్కు

నవతెలంగాణ-చౌటుప్పల్

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 12న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహపిలుపునిచ్చారు. ఆదివారం పట్టణకేంద్రంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం మండల కార్యదర్శి కొండె శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల,కురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ ద్వారా, రెండో విడత గొర్రెల పంపిణీచేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు హామీని నెరవేర్చడం లేదన్నారు. రెండు సంవత్సరాల నుండి గొర్రెలకు నట్టల మందులు అందడం లేదన్నారు.పశువైద్యశాలలో గొర్రెలకు మందులు కూడా అందుబాటులో లేవన్నారు. గ్రామాల్లో కుక్కల బెడదతో గొర్రెలు చనిపోతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు భీమగోని బాలరాజు, గజ్జి పాండు, గడగోటి జంగయ్య, మల్లేశం, గంగనబోయిన రుక్కయ్య, అరిగె బీరప్ప, కాసం వెంకటేశం, భిక్షపతి, అయిలయ్య పాల్గొన్నారు.

జీఎన్ఆర్ ఈస్టరన్ మిడోస్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జీఎన్ఆర్ ఈస్టరన్ విడోస్ వెంచర్ బ్రోచర్‌ను ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి స్ప్లెండిడ్ డెవలపర్స్ ఎండి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రానికి అతి చేరువలో ఈజీపీ గ్లాస్‌ఫ్యాక్టరీ పక్కన అన్ని వసతులతో హెచ్ఎండిఏ వెంచర్ రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు.అన్ని రకాల వసతులు వెంచర్లు కల్పించనున్నట్లు స్ప్లెండిడ్ ప్రెస్టేజియస్ ప్రాజెక్టు డెవలపర్స్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంచర్ నిర్వాహకులు చిత్తరంజన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఏనబోయిన ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, కాంగ్రెస్‌మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు నోముల మహేందర్‌రెడ్డి, కొల్లోజు సతీష్, వెంచర్నిర్వాకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం డిసెంబర్ 09, 2024 www.navatelangana.com

రూ.6 లక్షల ఎల్‌ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం బొందుగుల గ్రామం చెందిన బొమ్మ నాగమణి అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆస్పత్రిలో చేరగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నాగమణికి వైద్య చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీద్వారా 6,00,000 విలువైన చెక్కును మంజూరు చేసి అందజేశారు.ఆదివారం ఆ చెక్కును నాగమణి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్ధులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్లయాదేశ్, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, రాంజీ, నర్సిటట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ పాల్గొన్నారు.

యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులుగా బాతుక నరేశ్



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన బాతుక నరేష్‌ను ఇటీవల నిర్వహించిన యాదవ విద్యావంతుల వేదిక జిల్లా స్థాయి సమావేశాల్లో యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నరేష్‌యాదవ్ ఆయన మాట్లాడారు.నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్‌యాదవ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మీరేం చేశారో కాదు.. నేనేం చేయాలో చెప్పండి

- ఆలేరు అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం
- అనవసర విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి
- ప్రతిపక్షాలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సూచన





నవతెలంగాణ-యాదగిరిగుట్ట

గత బిఆర్ఎస్ ప్రభుత్వం తలపునే గోదావరి నీళ్లు పారుతున్న ఆలేరుకు చుక్క నీరు ఇవ్వక అన్యాయం చేసిందని, ప్రస్తుతం తాను చేసే అభివృద్ధి పనులను వారే చేశామని చెప్పుకుంటున్నారని,తాను గత పాలకులు చేశారని అడగడం లేదని అభివృద్ధి కోసం తనేమి చేయాలో తెలుపాలని ఆలేరు అభివృద్ధి కోసం మంత్రులతోపాటు ఉన్నతాధికారుల కాళ్లు మొక్కుడానికైనా సిద్ధంగా ఉన్నానని,ఇప్పటికైనా ప్రతిపక్షాలు పిచ్చి మాటలు ఆపి అభివృద్ధి పనులకు సూచన చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు ఆదివారం పట్టణం లోని సన్నిధిహోటల్‌లో ఏడాది పాలనపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించారు ఆ తర్వాత, ప్రజా పాలన ఏర్పడి, ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్యేగా ఎన్నికయై సంవత్సర కాలం పూర్తి అయినందున కాంగ్రెస్ నాయకులు మీడియా మిత్రుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడిన అనంతరం ఆలేరు నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ వారు అందజేసిన సలహాలు, సూచనలను స్వీకరించారు.ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా సీసీరోడ్ల నిర్మాణం, అంతర్గత మురుగు కాలువల నిర్మాణం, చేపట్టి నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుండి ప్రత్యేక పైప్లైన్ నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామన్నారు.ఎన్నికలకు ముందు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని తెలిపారు నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్డు మార్గాలను చేపడుతున్నట్లు వివరించారు. అనేక గ్రామాలలో గల వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామన్నారు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంలో భాగంగా గోదావరి నది జనాలను తీసుకువచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటినుండి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరికాదని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, పాత్రికేయ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ సంక్షేమ వికాసం ఉందన్నారు .మహాలక్ష్మి పథకం ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 37 వేల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ద్వారా అందాయి.3.5 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారన్నారు.ఉచిత బస్సు పథకం ద్వారా యాదగిరిగుట్ట డిపో నుండి 83 లక్షల మంది మహిళలు. ప్రయాణించి రూ..36 కోట్లకు పైగా లబ్ధి పొందారన్నారు.గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటుతో ఆలేరు నియోజకవర్గంలో 54 వేల కుటుంబాలు సబ్సిడీ ద్వారా 12 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారు.రైతు రుణమాఫీ ఆలేరు నియోజకవర్గంలో రుణమాఫీ ద్వారా 29.420 వేల మంది రైతులు 236 కోట్ల రూ. లబ్ధి పొందారన్నారు.ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుతలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.యువ వికాసం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.చేయూత రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా అందిస్తున్నారాని.ఆలేరు నియోజకవర్గంలో 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, భూసేకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,130 మంది పేదల వైద్యానికి 7.50కోట్ల రూ. చెక్కులు అందించడం జరిగిందన్నారు.ముందుస్తు వైద్య చికిత్స కోసం 800 మంది లబ్దిదారులకు ఎల్‌ఓసీ అందించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, రూ.20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.నూతనంగా ఏర్పడిన మోట కొండూరు మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశారన్నారు.త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు.ఆలేరు నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు 210 కోట్ల తో పైప్ లైన్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం 25 పైగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో డార్మిటరి హాల్ (సుమారు 800 నుండి 1000 మంది పడుకోనే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు.ఆటోలు పునఃరుద్ధరణ (కొండ క్రింది నుండి కొండపైకి నడుపుటకు అనుమతి)అఖండ దీపారాధన, కొబ్బరికాయులు కొట్టు ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శ్రీ స్వామి వారి విమాన గోపురంనకు బంగారు తాపడం పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు.యాదగిరిగుట్ట మండలం వాసులకు వారానికి రెండుసార్లు గర్భ గుడి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో మీడియా మిత్రుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యాదగిరిగుట్టలో మెగా హెల్త్‌క్యాంపును నిర్వహిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి, నార్మాక్స్ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య, మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్, కాంగ్రెస్ నాయకులు చీర శ్రీశైలం,కసుగు బాలరాజ్ ,దుంబల వెంకట్‌రెడ్డి, ఎజాజ్ తండ మంగమ్మ నరేందర్‌గుప్తా, గుండ్లపల్లి భరత్ ముక్కర్ల మల్లేష్ బండారపు భిక్షపతి,బూడిద భాస్కర్,గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే జర్నలిస్టులకు ఇండ స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు

- జిల్లా జర్నలిస్టులందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రత్యేక దర్శనం
- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-రాజపేట

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.ఆదివారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రత్యేక గర్భాలయ దర్శనం కల్పించాలని కోరగా వెంటనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ గర్భాలయ దర్శనం కల్పించేలా ఈవో ద్వారా ఉత్తర్వులు జారీ చేయించనున్నట్లు చెప్పారు. జర్నలిస్టులందరికీ ప్లాట్లు, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణాలు చేపట్టాలని కోరగా త్వరలోనే కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు.తన గౌరవ వేతనం నుండి జర్నలిస్టులకు గౌరవభృతి ఇవ్వనున్నట్లు, బీబీనగర్ టోల్గేట్ వద్ద వాహనాలకు అనుమతించేలా కృషిచేసనున్నట్లు హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరికీ కార్పొరేట్ వైద్యం, రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు రవాణా కల్పించేందుకు అసెంబ్లీలోముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కరోనా సమయంలో జర్నలిస్టులను ఆదుకొని, జర్నలిస్టుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.దీంతో జర్నలిస్టులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, హాయ్ రేగేళ్లతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గతంలో విద్యార్థులుగా ఉన్న మీరు మీ పిల్లలను కూడా క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతా రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి దయాకర్ ,రామ్ రెడ్డి ప్రభాకర్, దయాకర్, వెంకటమ్మ, రవీందర్ తోపాటు పూర్వ విద్యార్థులు విద్యార్థులు బాల సైదులు, వేణుగోపాల్ గొడుగు సైదులు, రామాంజనేయులు, నజీర్ సోనీ బి బి జానీ, సరస్వతి పావని, నాగమణి ఇంద్రమ్మ ,నాగేంద్ర, కైక, రజిని తదితరులు పాల్గొన్నారు



అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. ఆదివారం నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో వేలాదిమంది నిరుపేదలు ఇంటి స్థలాలు, ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, స్థలం ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఇస్తానన్న ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇండ్లను రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఉన్న అన్ని మౌలిక సమస్యలను పరిష్క రించాలన్నారు. ఇందిరా సెంటర్లో వాహనాలు రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ సెంటర్ లో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. పంగా వెంకటి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను,తుమ్మ కొమ్మయోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ, తురక వీరయ్య,ఎలకా సోమయ్య గౌడ్, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, నకినబోయిన శంభయ్య, చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు, దుగ్గి వేణు, ముసిని షంభయ్య, ఉపతల గోవిందు, బానోత్ వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.



నాణ్యమైన వైద్యం అందించాలి

- అలీమ్ అత్తార్ మోలానా

నవతెలంగాణ-సూర్యాపేట

సామాన్య మధ్య తరగతి ప్రజలను గుర్తించి నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి మన్ననలు పొందాలని అలీమ్ అత్తార్ మోలానా అన్నారు. ఆదివారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నిరు పేదలకు ప్రైవేట్ వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని కోరారు. ఆసుపత్రి డాక్టర్ అబీద్ అహ్మద్ మాట్లాడుతూ ఎం.ఎస్. హాస్పిటల్లో 24గంటల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బి.పి. షుగర్, వాంతులు, విరేచనాలు, కీళ్లనొప్పులు కీళ్ళ వాతము, పాము, తేలు కాటు, ఫీట్స్, దమ్ము దగ్గు, పాయిజన్ కేసులతో పాటు విషజ్వరాలు, రక్తహీనత, మైగ్రేన్, న్యూమోనియా, అస్తమా, కిడ్నీ స్టోన్స్, జాండిస్, థైరాయిడ్ సమస్యలు, పక్షవాతం, నరాల సంబంధిత కేసులు, గుండె, చాతి సంబంధిత కేసులు చూడడం జరుగుతుందన్నారు. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు తమ ఆసుపత్రి 24గంటలు పని చేస్తుందన్నారు. ఆసుపత్రి సేవలను పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్స్ అజీజ్ అహ్మద్, హఫీజ్, డాక్టర్ ఆనంద్, కాకి కృపాకర్‌రెడ్డి, బండారు రాజా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముందుగా 6 గ్యారంటీలు అమలు చేసి ఉత్సవాలు జరపాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాంగ్రెస్ ముందుగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని, 420 హామీలను నెరవేర్చిన తర్వాత ఉత్సవాలు జరపాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌తో విలేకర్లతో మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి సీఎం అయిన పదేండ్లలో తెలంగాణలో అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దారన్నారు.కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు, అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్ ఒడ్డి తన కుర్చీ గౌరవాన్ని కాపాడాలని, తన 40 ఏండ్ల జీవితంలో ఇలాంటి సీఎంను చూడలేదన్నారు. రియల్ ఎస్టేట్ 26శాతం పెరిగిందని చెప్పడం ప్రజలను మోసగించడమేనన్నారు.సీఎం స్థాయి వ్యక్తి అబద్దాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బి సి టన్నల్, బ్రాహ్మణవెల్లం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసే ప్రారంభించినట్లు మాట్లాడుతున్నారని, 9 నెలల్లో సీఎంగా పూర్తిగా విఫలం చెందారని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అదృష్టవంతులని తెలంగాణను సాధించిన వ్యక్తి కేసీఆర్ నాయకత్వంలో పనిచేసినందుకు గర్వపడాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై కార్యకర్తలు ముందుండి పోరాటం చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్ , జగదీష్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలపై నిలదీస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలన్నారు. మూసి పునర్జీవాన్ని ఎవరు అడ్డుకోవడం లేదని, బడ్జెట్ విషయంపైనే మాట్లాడినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే బూడిదభిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సంవత్సర కాలంలో రూ.85000 కోట్ల అప్పు చేశాడన్నారు. అంత అప్పు చేసినా ఏ ప్రాజెక్టు కట్టలేదని, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎవరికోసం విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.5000 కోట్ల అప్పు తెచ్చి రూ.50 వేల కోట్ల సంపద సృష్టించారని తెలిపారు. రైతులకు రూ.500 బోనస్, రూ.2లక్షల రుణమాఫీ చేయలేదన్నారు.యాదాద్రి పవర్ ప్రాజెక్టును ఇక్కడ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అప్పుడు కమీషన్ కోసం వ్యతిరేకించారని ఆరోపించారు. ఇప్పుడు శంకుస్థాపనలు ఎలా చేస్తున్నారని, ఒకరు చేసిన పనికి మరొకరు తమ పేరు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్‌మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు రాసాల మల్లేష్‌యాదవ్, సామల వెంకటేష్,పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,బీఆర్ స్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లపువిజయ్, దండబోయిన బాలరాజు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో చక్కర్లు ..!

- ఎమ్మెల్యే బీఎల్ఆర్ ప్రజాపాలనకి ఏడాది విజయాలపై పోస్టులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలని సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీనీ, ప్రజలు పదేళ్ల నియంత పాలనను తరిమికొట్టి ప్రజాప్రభుత్వానికి పట్టం కట్టి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుందని పేర్కొంటూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చేసిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే ఫోటోతో వివరణ ఆదివారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సాధారణంగా ప్రగతి గురించి విలేఖరులకు వివరించే ఆనవాయితీ ఉండే. నేడు సోషల్ మీడియా మరింత విస్తృతం కావడంతో ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. ఇదే విధానాన్ని అవలంబిస్తూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రగతి గురించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి జారీ అయిన ప్రగతి నివేదికను పేరు లేకుండా ఉంది. మిర్యాలగూడ నియోజకవర్గ భవిష్యత్తు కోసం కుల, మత, పార్టీ విబేధాలు లేకుండా సకల జనులు సంకల్పించి సామాజిక వేత్త బిఎల్ఆర్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాపాలన మొదలై సంవత్సరం పూర్తి అయ్యిందన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా ప్రజా ప్రభుత్వంలో ప్రజా నాయకుడు బిఎల్ఆర్ పాలనలో సంక్షేమం పొందినవారు ఎందరో ఉన్నారన్నారు. ఆడబిడ్డల కోసం ఉచిత బస్సు ప్రయాణంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 97 లక్షల 63 వేల 912 టికెట్స్ ఉచిత బస్సు ద్వారా మన ఆడబిడ్డలు ప్రయాణం చేసారన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు అందించి మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 2కోట్ల, 62 లక్షల రూపాయలు చెల్లించి 69604 మంది గృహాలలో వెలుగులు నింపారన్నారు. కొన్ని వేల కుటుంబాలకు 500 రూపాయలకే సిలిండర్ అందించారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో 177 కోట్ల, 68 లక్షల, 57 వేల 258 రూపాయలతో 27,515 మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా 834 మందికి 2కోట్ల,85 లక్షల 45 వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది చనిపోతున్నారని ఇకపై అలా జరగకూడదని లక్ష్యంతో ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ.150 కోట్లతో 4 ఫ్లైఓవర్స్, 4 అండర్ పాస్ రోడ్లకు శంకుస్థాపన చేశారన్నారు. అన్నం పెట్టే అన్నదాత నీటి కోసం ఇబ్బంది పడకూడదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 450 కోట్లతో 5 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ మిషన్స్ సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో 5 నూతన డయాలసిస్ మిషన్స్ ఏర్పాటు చేయించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కరెంట్ కొరత ఉండకూడదని నూతనంగా 4 విద్యుత్ సబ్ స్టేషన్స్ మంజూరు చేయించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పట్టాలు పొందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధి దారులకు పట్టాలను అందజేసి వారి కలను సాకారం చేసారు. మన మిర్యాలగూడ నియోజకవర్గ కీర్తిని పెంపొందించే మన పురాతన సంపద దేవాలయాల అభివృద్ధి లక్ష్యంగా అమనగల్లు, వాడపల్లి దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించారన్నారు. శాసనసభ్యులు అంటే కేవలం ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందించి చేతులు దులుపుకోవడం కాదన్నారు. బాధ్యతగా నియోజకవర్గ భవిష్యత్తు తన భవిష్యత్తు భావిస్తూ పనిచేయడమే ప్రథమ పౌరుడిగా తన కర్తవ్యం అనుకొని పనిచేసే నాయకుడు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రాష్ట్రంలో ఏ శాసనసభ్యులు లేని విధంగా 365 రోజులు, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యా సంస్థలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రత్యేక శ్రద్ధ చూపామన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేద మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ లో డాక్టర్స్ నిత్యం అందుబాటులో ఉండేలా నిత్యం హాస్పిటల్ సందర్శిస్తూ అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. పట్టణంలో యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానియలై అసాంఘిక కార్యక్రమాలకు పల్పడుతున్నారని , శాంతి భద్రతలను కాపాడాలనే లక్ష్యంతో రాత్రి 11 తర్వాత పోలీస్ అధికారులతో ప్రత్యేక నిభందనలు చేసి పట్టణంలో క్రైమ్ నీ పూర్తిగా కట్టడి చేసామన్నారు. మిర్యాలగూడ పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చాలి అనే లక్ష్యంతో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించి కొత్త మేరకు పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పరిశ్రమలు అధికంగా ఉండి కాలుష్యం అధికంగా పెరుగుతుందని భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత మిర్యాలగూడ నీ అందివ్వాలని దాదాపు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో గతంలో ఎన్నడూ ఏ శాసనసభ్యుడు తిరగని విధంగా ప్రతీ రైస్ మిల్లుకు వెళ్లి ప్రతీ రైతుతో మాట్లాడి దగ్గర ఉండి ధాన్యానికి మద్దతు ధర వచ్చేలా రైతులకు అండగా నిలిచామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత, పార్టీ విబేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వంలా అందరం కలిసి ఉంటూ అభివృద్ధి చెందాలనే సందేశాన్ని పంపుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్‌లో 100 అడుగుల జాతీయ జండాను ఆవిష్కరించామన్నారు. నేటి బాలులే రేపటి పౌరులని పిల్లలకు మంచి విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తూ ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి గురువులను గౌరవించామన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన వాడపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ క్షేమం కోసం 725 సంవత్సరాల తర్వాత స్వామి వారి కళ్యాణం జరిపించి మిర్యాలగూడ కీర్తిని పెంచామన్నారు.

చేనేతకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమను చేనేత సహకార సంఘాల మనుగడ లేకుండా కార్పొరేట్ పేరుతో నిర్వీర్యం చేస్తున్నాయని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ అన్నారు.పద్మశాలి చేనేత ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ,రాష్ట్ర చేనేత నాయకులు కూరపాటి రమేష్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయిక సందర్భంగా ఆదివారం పోచంపల్లికి చేనేత సహకార సంఘంలో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నేతన్నలు పని లేక ప్రభుత్వం ఆదుకోకపోవడంతో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటూ ఆకలి చావులకు



బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చేనేత కార్మికుల ఉపాధి సంక్షేమ కోసం అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతిచేనేత కార్మికునికి ఐదు లక్షలు పెట్టుబడి సహాయం అందించాలని కోరారు.త్రిఫ్ట్ పథకాన్ని తిరిగి కొనసాగించాలని చేనేత పండుగ పేకల ఆత్మీయ సమ్మేళనాలు డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న చేనేత ఆత్మీయ సమ్మేళనానికి విజయవంతం చేయాలని కోరారు.వారికి మద్దతుగా పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం కార్యవర్గం, చేనేత నాయకులు అందరూ పోచంపల్లిలోని పలు చేనేత కార్మికులను సందర్శించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి చేనేత టై, డై అధ్యక్షులు భారత లవకుమార్,పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు,ఉపాధ్యక్షులు భారత భూషణం, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్,సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, డైరెక్టర్లు పొట్టబత్తిని వేణుకుమార్ ,కటకం శ్యాంసుందర్,గుండేటి శివరాజ్, కూరపాటి భాస్కర్,గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత, జన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు మంగళపల్లి శ్రీహరి, చేనేత నాయకులు ఎలా భిక్షపతి, జోగు శ్రీనివాస్,గజ్జల రామకృష్ణ, ముషం శివ పాల్గొన్నారు.